ప్రజాశక్తి
సోమవారం 4 మార్చి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నష్టపరిహారం కోసం రాస్తారోకో





ప్రజాశక్తి - దుగ్గిరాల

శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదంలో పసుపు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ స్థానిక పాతలా కుల వద్ద తెనాలి-విజయవాడ రహదారిపై రైతులు ఆదివారం రాస్తారోకో చేశారు. ప్రమాదం జరిగి 45 రోజులైనా తమకు న్యాయం చేయడం లేదని ఆగ్రహానికి గురయ్యారు. తొలుత రైతు సంఘాల ఆధ్వర్యంలో దీక్ష శిబిరం నుండి ప్రదర్శనగా పాతలాకుల వద్దకు చేరుకున్న రైతులు దాదాపు అరగంట సేపు రాస్తారోకో నిర్వహించారు. ఉన్నతాధికారులతో చర్చించే అవకాశాలు కల్పిస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. సమస్య పరిష్కారం కాకపోతే మళ్లీ రోడ్ల దిబ్బంధం చేస్తామని పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శివశంకర్ ప్రకటించారు. ఒక దశలో పోలీసులు రోడ్డుపై కూర్చున్న వారిని తొలగించే ప్రయత్నం చేయగా నష్టపోయిన పసుపు రైతుల కమిటీ కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసామిరెడ్డి రోడ్డుపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి, తెలుగు రైతు గుంటూరు నియోజకవర్గం నాయకులు కళ్లం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బాధితులకు పరిహారంపై యాజమాన్యం నుండి ఎటువంటి స్పందనా లేదన్నారు. పరిహారం అందకపోతే పురుగుమందు పెట్రోల్ డబ్బాలు సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బాధిత రైతుల సంఘం కో-కన్వీనర్ కె.వెంకటేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే ముమ్మినేని వెంకటసుబ్బయ్య, డి.వెంకటరెడ్డి, జి.బసవయ్య, ఎన్.సురేంద్ర, జె.బాలరాజు, వై.బ్రహ్మేశ్వరరావు, సిహెచ్ పోతురాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు.

జెసి కోప్పడ్డారు..



దిగుబడి తక్కువ ఉండడంతో ధర గిట్టుబాటు కాదని, ధర పెరిగిన తర్వాత అమ్ముదామనే ఉద్దేశంతో పంటను కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేశాం. మేము, మా బంధువులకు చెందిన 650 బస్తాలు (బస్తా 75 కిలోలు) నిల్వ చేశాం. ప్రమాదం జరిగిన తర్వాత జాయింట్ కలెక్టర్ దగ్గరికి వెళ్తే ప్రైవేట్ కోల్డ్ స్టోరేజ్‌లో ఎవరు పెట్టమన్నారు.. అని కోప్పడ్డారు. ప్రమాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీ నుండి సమాధానమేమీ రాలేదు.

లక్కిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కొమెరపూడి, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా.

అప్పుల వాళ్లకు ఏం చెప్పాలి





మేము, మా బంధువుల వెయ్యి బస్తాలు నిల్వ చేశాం. కోల్డ్ స్టోరేజ్ వారికి 70 పైసలు వడ్డీ కట్టాల్సి ఉండగా రూపాయి 25 పైసలు వసూలు చేశారు. దీనికితోడు పంట సాగుకు చేసిన అప్పులు చెల్లించాలని ఇళ్ల చుట్టూ తిరిగి ఒత్తిడి చేస్తున్నారు. వారికేం సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదు. ప్రమాదం ఎలా జరిగిందో తెలియలేదు.. యజమాని నుండి కూడా సమాధానం సరిగా లేదు.

బి.రామారావు, టి.రమాదేవి, అత్తోట కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.

కోల్డ్ స్టోరేజీలు కిటకిట

భారీగా చేరుతున్న నిల్వలు - 35 శాతం సరుకు మార్కెట్‌లో విక్రయాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులోని కోల్డ్ స్టోరేజీలన్నీ మిర్చి టిక్కీలతో కిటకిటలాడుతున్నాయి. మొత్తం 83 కోల్డ్‌స్టోరేజీలకు గాను ఇప్పటివరకు 71 స్టోరేజీల్లో 46,67,100 టిక్కీలు నిల్వ చేశారు. మొత్తం అన్ని కోల్డ్ స్టోరేజీలు కలిపి గరిష్టంగా 70 లక్షల టిక్కీలు నిల్వ చేసేందుకు అవకాశం ఉంది. ఇంకా 14 లక్షల టిక్కీల నిల్వకే అవకాశం ఉంది. గతేడాది డిసెంబరు 31 వరకు 17,53,200 టిక్కీలు నిల్వ ఉండగా ఈ ఏడాది మొదటి రెండు నెలల్లోనే 29,13,900 టిక్కీలు నిల్వ పెట్టారు. వీటిల్లో ఎక్కువ టిక్కీలు వ్యాపారులకు సంబంధించినవి కాగా 30 శాతం వరకు రైతులకు సంబంధించినవి ఉన్నాయి. కొన్ని స్టోరేజీల్లో గరిష్టంగా లక్షా 20 వేల టిక్కీలు వరకు నిల్వ చేశారు. కనిష్టంగా 750 టిక్కీలు నిల్వ చేశారు. 83 కోల్ట్ స్టోరేజీలు అందుబా టులో ఉన్నాయి. కానీ కొన్నింటిల్లో మరమ్మ తుల వల్ల ఎక్కువ నీల్వ చేయలేకపోయారు.



రెండునెలలుగా గుంటూరు మిర్చి యార్డుకు రద్దీ పెరిగింది. సంక్రాంతి తరువాత పెరిగిన రద్దీ ఇప్పటికీ కొనసాగుతోంది. ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రతి రోజు సగటున లక్షన్నర టిక్కీలు వస్తున్నాయి. వ్యాపారులు ఎక్కువ మంది మిర్చి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రధానంగా ఈ ఏడాది వర్షాభావంతో ఎక్కువ ప్రాంతాల్లో మిర్చి దిగుబడులు తగ్గడం వల్ల ఇప్పటికే కోసి ఆరబెట్టిన మిర్చి 70 శాతం యార్డుకు చేరింది. రాయలపసీమతో పాటు ప్రకాశం, పల్నాడు, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల నుంచి ఎక్కువగా మిర్చి టిక్కీలు గుంటూరు వస్తున్నాయి. గత రెండు నెలల కాలంలో యార్డుకు వచ్చిన 45 లక్షల టిక్కీల్లో దాదాపు 30 లక్షలు టిక్కిలు కోల్డ్ స్టోరేజికి చేరగా మిగతా వాటిని వివిధ ప్రాంతాల్లో పలు అవసరాల నిమిత్తం తరలించారు. ప్రస్తుతం ఎగుమతులు ఇంకా ఊపందుకోలేదు. ఈ ఏడాది ఆశించినంత ధరలు రాలేదని రైతులు చెబుతున్నారు. ఇళ్లల్లో నిల్వ చేసుకునే అవకాశం లేక కొంతమంది మాత్రమే కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. గడచిన రెండు నెలల్లో మొత్తం ఉత్పత్తితో 70 శాతం సరుకు యార్డుకు రావడం వల్ల వ్యాపారులు ధరలను తగ్గించారు.

ఎగుమతి అవకాశాలు తగ్గడం, ఒకేసారి పెద్దఎత్తున సరుకు వస్తుండటంతో గతేడాది కంటే ఈ ఏడాది సగటున క్వింటాళ్‌కు రూ.3 నుంచి రూ.4 వేల వరకు తగ్గించారు. సుదూర ప్రాంతాల నుంచి గుంటూరు వరకు వచ్చినా ధరలు రాకపోవడం వల్ల కొంత స్థానికంగానే విక్రయించుకున్నారు. గతేడాది ఇదే రోజుల్లో మిర్చి ధరలు గరిష్టంగా రూ.27 వేలు, కనిష్టంగా రూ.13 వేలు ▶ 2లో



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని

రాష్ట్రంలో ఒక్క పోలియో కేసూ లేదు

గుంటూరులో పల్స్ పోలియోలో పాల్గొన్న మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమష్టి కృషి వల్లనే దేశంలో పోలియో రహిత సమాజాన్ని స్థాపించుకోగలిగామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. జాతీయ పోలియో నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఆదివారం గుంటూరు ▶ 2లో

స్థలాల రిజిస్ట్రేషన్‌లో సమస్యలెన్నో..!

- లబ్ధిదారులకు స్థలాలు చూపరు.. ఆచూకీయే లేని లబ్ధిదార్లు
- లెక్కలకే పరిమితమైన లబ్ధి.. ఆచరణలో మొండిచేయి

ప్రజాశక్తి-తెనాలి

జగనన్న కాలనీ నివేశన స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ రోజురోజుకూ విమర్శలకు తావిస్తోంది. కొన్ని చోట్ల లబ్ధిదారులకు స్థలమే చూపించలేదని వాపోతుంటే, మరి కొన్నిచోట్ల లబ్ధిదారుల అడ్రస్సే దొరకటం లేదు. ప్రభుత్వం పంపిణీ చేసిన స్థలాలను లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ కోసం లబ్ధిదారుల ఆచూకీ దొరకక సచివాలయ సిబ్బంది నానా అగచాట్లు పడుతున్నారు. లబ్ధిదారులకు స్థలమే చూపలేదంటూ కౌన్సిల్ వేదికగా అధికార పార్టీ నేతలే ఈ అంశంపై విమర్శలకు దిగటం చర్చనీయాంశమైంది.

నవరత్నాలు-పేదలందరికి ఇళ్ల కార్యక్రమంలో భాగంగా పేదలకు నివేశన స్థలాల పంపిణీని ప్రభుత్వం చేపట్టింది. దీనికోసం భూసేకరణ చేసి వాటిని ప్లాట్లుగా మార్చి పట్టణ ప్రాంతంలోవారికి సెంటు, గ్రామీణ ప్రాంతాల వారికి సెంటున్నర స్థలం చొప్పున ఇచ్చింది. ప్రతి గ్రామంలోనూ జగనన్న కాలనీలుగా నామకరణం చేశారు. తెనాలి పట్టణ ప్రాతంలో మొత్తం ఆరు చోట్ల పెదరావూరు-1, 2, నేలపాడు1,2, బుర్రిపాలెం 1, 2 లే ఔట్లను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకూ స్థల మంజూరు పత్రాలను మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చారు. గతనెల మొదటి వారం నుంచి ఆయా స్థలాలను లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించే పనిలో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది నిమగ్నమయ్యారు.

పట్టణంలో రెవెన్యూ శాఖ తరఫున వార్డు రెవిన్యూ సెక్రటరీ లబ్దిదారులు వివరాలు,



జగనన్న కాలనీ నివేశన స్థల మంజూరు పత్రం

ప్లాట్లకు హద్దులు సరిచూడాలి. అంతా ఓకే అనుకుంటే రిజిస్ట్రేషన్ బాధ్యత సచివాలయం అడ్మిన్ ▶ 2లో

కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలిక అనారోగ్యం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేయటం, వాటిని ఎక్కువ రోజులపాటు నిల్వ ఉంచి విక్రయించిన ఆహార పదార్థాలు తినటం వల్ల శరీరం మెల్లగా విషమయం అవుతుందని, దీర్ఘకాలిక సమస్యలు వెంటాడతాయని డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించిన అవగాహన సంస్థ ఆరోగ్య సభలో డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ ఆహార పదార్థాలు కలుషితమయ్యే ముప్పు నుండి ప్రజల్ని తప్పించటం పెద్ద సవాలుగా మారుతుందని, వైరస్, బ్యాక్టీరియా, పారాసెట్స్ వంటివి ఆహార పానీయాల్లో చేరి క్షణాల్లో లక్షల సంఖ్యలో పెరిగిపోవటం, ఆ సమయంలో వాటిల్లోంచి కొన్ని విషపదార్థాలు వెలువడి జీర్ణ వ్యవస్థను, మొత్తం అంతర వ్యవస్థను రోగగ్రస్థం చేస్తాయన్నారు. తాగునీరు, కలుషితమైన ఆయిల్‌తో అప్రమత్తంగా ఉండాలన్నారు. సభలో సీనియర్ డాక్టర్ శిరీష, కొండా శివరామిరెడ్డి, సాయిరాం, మూర్తి పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఒక్క పోలీయో కేసూ లేదు

(మొదటి పేజీ తరువాయి)

నగరంలోని శ్రీనివాసరావుపేటలోని యూపీహెచ్‌సీలో పల్స్‌పోలియోను మంత్రి విడదల రజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 15 ఏళ్లలో మన రాష్ట్రంలో ఒక్క పల్స్ పోలియో కేసు కూడా నమోదు కాలేదని, వైద్యా ఆరోగ్యశాఖ సిబ్బంది ఎంతో చిత్తశుద్ధితో పని చేయడం వల్లే ఈ ఘనతను సాధించగలిగామని చెప్పారు. పల్స్ పోలియోలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 53.36 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 37,465 పోలియో కేంద్రాల ద్వారా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 67.76 లక్షల డోసుల టీకా అందుబాటులో ఉంచామన్నారు. ఇంటింటికీ వెళ్లి టీకాలు వేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 74,930 బృందాలను నియమించామని, 1693 మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు, కార్పొరేటర్ గేదెల నాగరంగమణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరేజీలు కిటకిట

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా ఈ ఏడాది కనిష్టంగా రూ.8 వేలు, గరిష్టంగా రూ.20 వేలకు మించలేదు. సరుకు ఎక్కువ వచ్చిన రోజున ధరలు తగ్గించడం, సరుకు తక్కువగా వచ్చిన రోజు సగటు ధర స్వల్పంగా పెంచడం వ్యాపారులకు పరిపాటైంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులకు ఈ పరిస్థితి అత్యంత ఇబ్బందిగా మారింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అయినకాడికి అమ్ముకుంటున్నారు. గుంటూరుకు సమీప ప్రాంతాల వారు మాత్రం ఒకటి రోజులు ఆరబెట్టుకుని యార్డులోనే నిద్రించి సరుకు అమ్ముకుని వెళ్తున్నారు. అప్పులు సమస్యలు లేకుండా ఆర్థికంగా స్థోమతున్న వారు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకుంటున్నారు. ఎక్కువమంది కౌలురైతులు మాత్రమే అప్పుల ఒత్తిళ్ల కారణంగా రొక్కానికి విక్రయించుకుంటున్నారు.

పవర్ లిఫ్టింగ్ జోన్ సందర్శన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని తెనాలి రోడ్‌లో నిర్మాణం పూర్తి చేసుకున్న పవర్ లిఫ్టింగ్ జోన్‌ను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం సందర్శించారు. ఈ ప్రాంగణంలో క్రీడా వేదికకు మంగళగిరి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ సాద్మియా ఆల్మాస్ పేరు, క్రీడా ప్రాంగణానికి ఇటీవల మృతి చెందిన గుమ్మడి పుల్లేశ్వరరావు పేరు పెట్టడాన్ని అభినందించారు. అందుకు కృషి చసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి మంగళగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మురుగుడు లావణ్యకు అభినందనలు తెలిపారు. సందర్శించిన వారిలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయభాస్కరరావు, కార్యదర్శి షేక్ సంధాని, కోశాధికారి జి.వెంకటేశ్వరరావు, భాస్కరరావు, బి.చంద్రిక ఉన్నారు.

సమస్య పరిష్కరించకుంటే భూములు స్వాధీనం చేసుకుంటాం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంటు ఫ్యాక్టరీ వేతన బకాయిలు చెల్లించాలని హైకోర్టు, సెంట్రల్ లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఎసిసి యాజమాన్యం అమలు చేయాలని ఎసిసి కార్మిక నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించ కుంటే ఎసిసి భూములను స్వాధీనం చేసుకుంటామని, కార్మిక కుటుంబాలు అందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఆదివారం కృష్ణనగర్‌లోని సిమెంటు కంపెనీ యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంస్కరణలు, ఆర్థిక విధానాలతో ప్రభుత్వాలు, పాలకవర్గ పార్టీలు 150 మంది కార్మికులు చనిపోయినా సిమెంటు ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. దేశం, రాష్ట్రం వెలిగిపోతుందని ప్రచారం చేసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆకలి కేకలతో అల్లాడి కునారిల్లుతున్నా సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల బాధలు వారి దృష్టికి రాకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే ఆకలితో అనారోగ్య కారణాలతో తమకు రావాల్సిన డబ్బులు రాక వైద్యం అందక మృతి చెందిన కుటుంబాల ధీనగాథలు వినాలని ప్రభుత్వాలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించే విధంగా తగిన



చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని, చట్టప్రకారం తమకు రావాల్సిన నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేయాలని యూనియన్ కార్యాలయం ఎదుట కార్మికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో బి.సూర్యప్రకాష్, వై.యోహోషు, కె.ఆదినారాయణ, బి.నవనీతం, శారద, బాష, ఆరిఫ్, రహీంతుల్లా, సింగ్, లక్ష్మమ్మ, కొండమ్మ, ఎస్.శంకరరావు, ఆశీర్వాదం, దుర్గ, జోగి, జానీ పాల్గొన్నారు.

కంచాలు కొట్టి.. బూరలూది రాజధాని రైతుల నిరసన



ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి రాజధానిని 6 నెలల్లో అభివృద్ధి చేయాలని, రైతుల ప్లాట్లను అభివృద్ధి చేయాలని హైకోర్టు తీర్పునిచ్చి ఆదివారంతో రెండేళ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని రైతులు ప్రభుత్వానికి నిరసన తెలిపారు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ మొద్దునిద్ర నటిస్తున్న జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిద్ర లేపుతున్నామంటూ తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో రైతులు, మహిళలు గరిటలు మోగిస్తూ బూరలు ఊదుతూ నిరసన తెలిపారు. నేలపాడు సమీపంలో పిచ్చి చెట్లను నరికారు. ప్రభుత్వం కనీసం జంగిల్ క్లియరెన్స్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్లాట్లపై రుణం ఇవ్వడానికి ముందుకు రాని బ్యాంకర్లు సచివాలయంను తాకట్టు పెట్టుకొని ప్రభుత్వానికి రుణం ఎలా ఇచ్చిందని రైతులు మండిపడ్డారు. సచివాలయం తాకట్టు వ్యవహారం గురించి పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు, మహిళలు,రైతు కూలీలు చేస్తున్న దీక్షకు ఆదివారంతో 1538వ రోజుకు చేరాయి. మందడం, వెంకటపాలెం, నెక్కల్లు, తుళ్లూరు, అనంతవరం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి జై అమరావతి నినాదాలు చేశారు.



శివరామిరెడ్డిని సత్కరిస్తున్న మాణిక్యవరప్రసాద్ తదితరులు

ఘనంగా అవగాహన వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక బృందావన్ గార్డెన్స్, శ్రీ పద్మావతి కల్యాణవేదికపై ఆదివారం అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సంస్థ 33వ వ్యవస్థాపక దినోత్సవ సభ నిర్వహించారు. కార్యక్రమానికి సంస్థ ఉపాధ్యక్షుడు పి.ఎస్. మూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి డొక్కామాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ 32 ఏళ్లుగా గుంటూరు వాసులను చైతన్యవంతుల్ని చేస్తూ, సంఘటిత పరుస్తూ ప్రశ్నించే దిశగా, నిలదీసే స్థాయికి వారిని తీసుకు వెళుతూ అవగాహన సంస్థ చేస్తున్న కషి ఆదర్శనీయమని అన్నారు. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి నిరంతరం సంస్థ అభివృద్ధికై పాటుపడడంతో పాటు అనేక ఉద్యమాలలో, ఆందోళనలతో ప్రజల్ని భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతున్న విధానం అభినందనీయమన్నారు. విద్యావేత్త రాము మాట్లాడుతూ చైతన్య వంతులైన గుంటూరు వాసుల ఆలోచనలకూ, సంప్రదాయ విలువలకు అద్దంపట్టే కార్యక్రమాలను నిర్వహిస్తున్న అవగాహన సంస్థలో రాజకీయాలకతీతంగా అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ టి.సేవాకుమార్ మాట్లాడుతూ అవగాహన లాంటి సంస్థలు నేటి పరిస్థితుల్లో చాలా అవసరం అన్నారు. అనంతరం కొండా శివరామిరెడ్డిని సంస్థ సభ్యులు, అతిథులు సత్కరించారు.

విఐటిలో ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు సమావేశం



ప్రజాశక్తి - తుళ్లూరు

రెండ్రోజులపాటు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు 6వ సమావేశం రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయంలో ఆదివారం ప్రారంభమైంది. 'విశ్వవిద్యాలయాల్లో వైబ్రెంట్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను పెంపొందించడం' అంశంపై సమావేశాల్లో చర్చించే ఈ సమావేశాలను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్, ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ ఆరవ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన 51 మంది వైస్ ఛాన్సలర్లు, డైరెక్టర్లు హాజరయ్యారని తెలిపారు. ఉన్నత విద్య అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ తన సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 87 శాతం విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లల్లో సుమారు రూ73 వేల కోట్లను విద్య కోసం ఖర్చు చేసిందని అన్నారు. రాష్ట్రం తన జిడిపిలో 4 శాతం విద్యకు కేటాయించిందని చెప్పారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ టి.జి. సీతారాం ఛైర్మన్ (ఎఐసిటిఈ) మాట్లాడుతూ ఎ ఐసిటిఈ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు. వివిధ సంస్థలు కలిసి పని చేసినప్పుడే వివిధ విభాగాల్లో విజ్ఞానంలో పురోగతి వేగవంతం అవుతుందని. విభిన్న దృక్కోణాలు, నైపుణ్యం, సమగ్ర అభ్యాస అనుభవాలకు దోహదం చేసే విద్యారంగంలో ఈ సహకార విధానం చాలా కీలకమని అన్నారు. విశ్వవిద్యాలయ వ్యవస్థాపక చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ ఉన్నత విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (జిఇఆర్) పెరగాలని అన్నారు. ఆరు దశాబ్దాల క్రితం ఏర్పాటైన రాధాకృష్ణ కమిటీ జిడిపిలో 6 శాతం విద్యకు కేటాయించాలని సూచించిందని, స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తర్వాత కూడా మన ప్రస్తుత జిడిపిలో విద్యకు 3 శాతం కంటే తక్కువగా కేటాయింపులు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వీసీ డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి, డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరిదేవి, ప్రొఫెసర్. రామమోహనరావు, రాష్ట్రంలోని అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు చెందిన వైస్ ఛాన్సలర్లు, రాష్ట్రంలోని కేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు హాజరయ్యారు.

చేనేత సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి : చేనేతలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ప్రసాద్ అన్నారు. ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అనుబంధ విభాగాల రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం స్థానిక శ్రీ మార్కండేయ పద్మశాలియ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. సమావేశం అనంతరం బండారు ఆనంద ప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

స్థలాల రిజిస్ట్రేషన్‌లో సమస్యలెన్నో..!

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిచేయాలి. తదుపరి సబ్ రిజిస్ట్రార్‌కు ఆ విరాలు పంపితే, దానికి వారు ఆమోదం తెలపి ఏ సచివాలయం పరిధిలో లబ్ధిదారు ఉంటే ఆ సచివాలయానికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పంపిస్తారు. అయితే ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సచివాలయ సిబ్బంది ఎన్నో సమస్యల నడుమ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ 90 శాతం పూర్తి చేశారు. సర్వర్, సాంకేతిక సమస్యలతో ఒక సమయం అంటూ లేకుండా రాత్రింభవళ్లూ అధికారులు, సిబ్బంది శ్రమించారు. అర్ధరాత్రి ఒంటిగంట, రెండు గంటల వరకూ కూడా ఈ ప్రక్రియ కొనసాగిందంటే అధికారులపై ఒత్తిడిఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మొత్తం మీద పట్టణంలో 20,224 మంది లబ్ధిదారులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా గత నెలాఖరు వరకు 18 వేల మంది వరకూ రిజిస్ట్రేషన్లు పూర్తయినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.

జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు ఇంత వరకూ స్థలం ఎక్కడుందో అర్థం కావటంలేదని పలువురు వాపోతున్నారు. సాక్షాత్తూ ఈనెల 29న జరిగిన కౌన్సిల్ సమావేశంలో వార్డు కౌన్సిలర్ మొఘల్ రహ్మత్ భేగ్ తన వార్డులో వారికి స్థలం చూపించలేదని, అధికారులను పలుమార్లు అడిగినా స్పందించలేదని వాపోయారు. అయితే ఇదే కేటరిగిలో దాదాపు 600 మంది ఉన్నారని కమిషనర్ బి.శేషన్న స్వయంగా చెప్పటం గమనార్హం. అంటే లేఔట్‌లో లబ్ధిదారుకు ప్లాట్ చూపించలేని స్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకం. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు వచ్చేసరికి ప్లాట్ల కేటాయింపులో లబ్ధిదారులు వివరాల ప్రకారం ఆరా తీస్తుంటే వారి అచూకీయే లభ్యం కావటంలేదని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. వారు ఎక్కడున్నారో, అసలు నిజమైన లబ్ధిదారులేనా, పంపిణీలో అవకతవకలా అనే సందేహాలూ వ్యక్తమవుతున్నాయి

ఎమ్మెల్యే ధ్రువపత్రం ఇచ్చినా..

జగనన్న కాలనీల్లో లబ్ధి ప్రజాప్రతినిదులు, అధికారుల లెక్కలకే పరిమితయ్యాయని, ఆచరణలో ఆశావహులకు మొండి చెయ్యి చూపారనే విమర్శలున్నాయి. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగిన ఎమ్మెల్యే ప్రతి ఇంట్లో లబ్ధిదారుల వివరాలు, వారు ఏయే పథకాల్లో ఎంత మేర లబ్ధి పొందారో వివరాలను పొందుపరిచారు. వాటిలో జగనన్న కాలనీలో స్థలం పొందినట్లు కూడా స్వయంగా ఎమ్మెల్యే ధ్రువీకరణ అందించారు. ఆ వివరాల్లో జగనన్న కాలనీల్లో ప్లాటు పొందినట్లు నమోదైంది. ఎమ్మెల్యే ధ్రువీకరణ తీసుకుని తహాశీల్దార్ కార్యాలయం, సచివాలయాల చుట్టూ లబ్ధిదారులు కాళ్లరిగేలా తిరిగారు. అది వాస్తవం కాదని, ముందు ఎంపిక జాబితాలో ఉన్నా, తదుపరి రద్దు చేసినట్లు అధికారులు చెప్పటం గమనార్హం. అంతటితో ఆగకుండా వారికి సచివాలయం సిబ్బంది ఫోన్లు చేసి, మీకు ప్లాటు ఇచ్చారు కదా... రిజిస్ట్రేషన్‌కు రావాలంటూ పిలుపు కూడా వచ్చింది. దీంతో జరిగిన విషయం లబ్ధిదారులు వివరించటం, పొరపాటంటూ ముక్తసరిగా బదులిచ్చి వాలంటీర్ ఫోన్ కట్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మాచర్ల ఎమ్మెల్యే గన్‌మెన్ మృతి

ప్రజాశక్తి - మాచర్ల



గన్‌మెన్ గోపిరెడ్డి

రోడ్డు ప్రమాదంలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గన్‌మెన్ గోపిరెడ్డి (30) మృతి చెందారు. బాపట్ల మండలం ఈతేరు - చుండూరుపల్లి రహదారి వద్ద ఆదివారం ఈ ప్రమాదం జరిగింది. లారీని ఓవర్టేక్ చేసే సమయంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో గోపిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు..బాపట్ల మండలం ఉప్పరపాలెం కు చెందిన గోపిరెడ్డి 2018 లో పోలీసు కానిస్టేబుల్ గా చేరాడు.

సహాయం కోరి.. సెల్‌ఫోన్ లాక్కొని పరారి..

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరంలో చోరీలు పెరిగిపోతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా దుండగులు రెచ్చిపోతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఓ రిటైర్డ్ ఏఎస్ఐ వద్ద నుండి సెల్ ఫోన్ లాక్కొని పరారైన ఘటన చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం...ఆదివారం ఉదయం 7:30 గంటల సమయంలో మండల పరిషత్ దుకాణ సముదాయం వద్ద నిల్చుని వున్న. రిటైర్డ్ ఏఎస్ఐ ఆంజనేయులు వద్దకు ఇద్దరు యువకులు బైక్ పై వచ్చారు. బైక్ మీద నుంచి పడిపోతున్నా... పట్టుకోండి అంటూ బైక్ నడిపే ప్రాధేయపడ్డాడు. బైక్ నడిపే యువకుడిని ఆంజనేయులు పైకి లేపే ప్రయత్నం చేయగా, ఆంజనేయులు షర్ట్ జేబులోని సెల్ ఫోన్ లాక్కొని యువకుడు పరారయ్యాడు.సెల్ ఫోన్ ఖరీదు 34 వేల రూపాయలు ఉంటుందని ఆంజనేయులు తెలిపారు. మంగళగిరి ప్రజలు అప్రమంతంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని పలువురు సూచిస్తున్నారు.



బిసి నాయకులతో చర్చిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్

రేపు జయహో బిసి సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఈనెల 5న జయహో బిసి రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. టిడిపి జిల్లా బిసి విభాగం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సదస్సు వివరాలపై ఆయన చర్చించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీలకు ఆర్థికంగా సామాజికంగా అండగా నిలిచిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. బిసిలను జగన్ దగా చేశారన్నారు. అనేక పథకాలను రద్దు చేశారన్నారు. బిసిల అభ్యున్నతికి ఈనెల 5వ తేదీన నారా చంద్ర బాబు నాయుడు డిక్లరేషన్ ప్రకటించనున్నట్టు వివ రించారు.



సన్మానం అందుకున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

ప్రజాశక్తి-గుంటూరు : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఉపాధ్యాయులు వృత్తికి పునరంకితమై పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పాఠశాల విద్య సంచాలకులు పయ్యావుల పార్వతి అన్నారు. స్థానిక మాజేటి గురవయ్య హైస్కూల్లో ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు మండల ఉపాధ్యాయులు పి.నరసింహారావు, బి.బ్రజీత రాణి, బి.సుమలత ఉద్యోగ విరమణ అభినందన సభ ఆదివారం నిర్వహించారు. ఎపిటిఎఫ్ ఉపాధ్యక్షులు పి.నాగశివన్నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథి పార్వతి మాట్లాడారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.బసవలింగారావు, గుంటూరు ఎంఇఒ-2 జ్యోతి కిరణ్, ఉర్దూ డిఐ షేక్.ఖాసిం, ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీద్ పాల్గొన్నారు.

గుంటూరులో అభివృద్ధికి వేగంగా అడుగులు

- నగరంలో ప్రశాంత వాతావరణమే లక్ష్యం
- 18వ డివిజన్ లో అభివద్ధి పనులకు మంత్రి రజని శంకుస్థాపన



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరాన్ని పూర్తి స్థాయిలో తీర్చి దిద్దుతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 18వ డివిజన్ ఎత్తురోడ్డు వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఎత్తు రోడ్డు నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు రూ.69 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వెస్ట్ ప్యారిష్ చర్చి నుంచి ఎత్తు రోడ్డు జంక్షన్ వరకు రూ.39 లక్షలతో సీసీ పేవ్‌మెంట్ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేనంతగా గుంటూరు నగరాన్ని అభివద్ధి చేస్తున్నామని తెలిపారు. చిన్న చిన్న సమస్యలను కూడా వదలకుండా పూర్తి స్థాయిలో పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో గుంటూరు నగరాన్ని ధ్వంసం చేశారని దుయ్యబట్టారు. తాము ఒక క్రమపద్ధతిన అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో గుంటూరును జాతీయస్థాయిలో గొప్ప నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అభివృద్ధి, ప్రశాంతత.. ఈ రెండే లక్ష్యంగా తాము ముందుకు సాగుతామన్నారు. శాసనమండలి విప్ అప్పిరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని తెలిపారు. కావటి శివనాగమనోహర్‌నాయుడు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని తెలిపారు. ప్రజలకు ఎవరు మంచి చేశారో తెలుసనని వెల్లడించారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి, కార్పొరేటర్ నిమ్మల రమణ,విడదల గోపి పాల్గొన్నారు.

ఆస్పత్రిలో వార్డుల పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



వార్డుల్లో పర్యటిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రభుత్వ ఆసువత్రి లో ఆదివారం ఉదయం ఏడు గంటలకు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పలు వార్డులను పరిశీలించారు. ఆకస్మికంగా ఆదివారం ఉదయం 7 గంటలకు ఆయన తనిఖీలు చేపట్టారు. వాంతులు విరోచనాలతో బాధపడుత్తున్న బాధితులకు కేటాయించిన ప్రత్యేక వార్డు ను తనిఖీ చేశారు. ప్రతి రోగిని పలకరిస్తూ వైద్యం అందుతున్న తీరును ఆయన ఆరా తీశారు. రోగులకు వైద్య సేవలు అందించే విషయం లో నిర్లక్ష్యం వహించ వద్దని ఆయన సూచించారు. షిఫ్టల వారీగా వైద్యులు అందుబాటులో ఉంటూ కోలుకునే వరకు జాగ్రత్త లు తీసుకోవాలని ఆయన చెప్పారు. వాంతులు విరోచనాలతో బాధపడుత్తున్న బాధితులకు కేటాయించిన ప్రత్యేక వార్డు ను తనిఖీ చేశారు. రోగులను పలకరిస్తూ వైద్యం అందుతున్న తీరును ఆయన ఆరా తీశారు. రోగులకు వైద్య సేవలు అందించే విషయం లో నిర్లక్ష్యం వహించ వద్దని ఆయన సూచించారు. క్యాజువాల్టి వద్ద విధుల్లో ఉన్న వైద్యులు రోగులకు ఎమి అవసరమో గుర్తించి వైద్యం అందించలన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు వార్డుల్లో తిరుగుతూ వైద్యులను అప్రమత్తం చేశారు.తరం అత్యవసర చికిత్స విభాగాన్ని పరిశీలించారు. క్యాజువాల్టి వద్ద విధుల్లో ఉన్న వైద్యులు రోగులకు ఎమి అవసరమో గుర్తించి వైద్యం అందించాలన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు వార్డుల్లో తిరుగుతూ వైద్యులను అప్రమత్తం చేశారు.

పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం



పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-పెదనందిపాడు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని విద్యార్థులందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కలుగుతుందనీ ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. శాఖగ్రంథాలయం, పెదనందిపాడు లో ఆదివారం 'చదవడం అంటే మాకిష్టం' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులలో సమర్థవంతంగా చదివే అలవాటును పెంపొందించడానికి, విద్యార్థుల్లో పఠన అలవాటును పెంపొందించేందుకు పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో ప్రతి ఆదివారం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహకురాలు ఎ. సుభాషిని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ నీతి కథలు, కథనాలు, నీతి పద్యాలు, వంటి పుస్తకాలు చదవడం వలన విద్యార్థులలో నైతిక విలువలు పెరుగుతాయని తెలిపారు. సుభాషిని మాట్లాడుతూ చదువు అంటే మాకిష్టం కార్యక్రమాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె శివయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు , మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండెక్కిన కోడి ధర

ప్రజాశక్తి-తాడేపల్లి

ఒక పక్క బర్డ్‌ఫ్లూ ఉందంటూ ప్రచారం జరిగినా మంగళగిరి ప్రాంతంలో మాత్రం కోడి ధర కొండెక్కి కూర్చుంది. ఒక్కసారిగా చికెన్ ధర ఆమాంతం పెరిగిపోవడంతో మాంసాహార ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. మొన్నటి దాకా కిలో రూ.150 నుంచి 200 ఉన్న ధర ప్రస్తుతం రూ.300కు చేరుకుంది. బోన్ లెస్ చికెన్ అయితే రూ.500కు చేరుకుంది. వారంలోనే మంగళగిరి నియోజకవర్గ ప్రాంతంలో రికార్డు స్థాయికి చికెన్ ధర చేరుకుంది. ప్రస్తుతం చికెన్ తినాలంటే పర్సు చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోళ్ల సరఫరా తగ్గడం, కొనుగోలుదారుల అవసరం మేరకు ఉత్పత్తి లేకపోవడం ఇందుకు కారణాలుగా చెబుతున్నారు. మంగళగరి ప్రాంతంలో ఆదివారం రూ.కోటి వరకు చికెన్ వ్యాపారం జరిగే అవకాశం ఉంది. తాజాగా ధరల పెరుగుదలతో విక్రయాలు తగ్గాయని వ్యాపారులు, ధరలు పెరగడం వల్ల కొనలేకపోతున్నామని వినియోగదారులు వాపోతున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల



పట్టణంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుమ్మడి సత్యవతి 60 కు తీవ్ర గాయా లయ్యాయి.మండాది రోడ్డు లోని రైలు కట్ట సమీపంలో రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేటకు తరలించారు. వెల్దుర్తి మండలం మండాదికి చెందిన వాలంటీర్ నాగిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాచర్ల నుండి ద్విచక్ర వాహనంపై మండాది వెళుతూ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది వెంకట రాంరెడ్డి కి కూడా స్వల్ప గాయాలయ్యాయి. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

చట్టానికి విరుద్ధంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ పీ భాస్కర్ అన్నారు పొన్నూరు పట్టణం నిడుబ్రోలు అంబేద్కర్ కాలనీకి చెందిన సిలువమ్మ అనే ఆమె ఇంటి వద్ద గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న విషయం తెలుసుకొని పోలీసులు సిబ్బందితో కలిసి దాడి చేసి ఆమె వద్ద నుండి 12 మద్యం సీసాలను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆర్ ఎస్ ఎన్ మూర్తి, కానిస్టేబుల్ పోతురాజు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తెనాలి

గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేలపాడు గ్రామానికి చెందిన కనపర్తి శోభన్ బాబు(45) గత 6 నెలలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతున్నారు. అస్వస్థతను భరించలేని శోభన్ బాబు గత నెల 29న గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించడంతో గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మతి చెందాడు. మతుని తండ్రి కనపర్తి నాగేశ్వరావు సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా

ఘనంగా 'గీతమ్స్' ఫేర్‌వెల్ డే

ప్రజాశక్తి-వినుకొండ

గీతమ్స్ విద్యాసంస్థల ఫేర్‌వెల్ డే వేడుకలు స్థానిక గంగినేని కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరయ్యారు. ముందుగా జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే ఘనంగా సత్క రించారు. వివిధ


ఫేర్‌వెల్ డే వేడుకలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్,ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ గీతమ్స్ విద్యాసంస్థలు సాధిస్తున్న అత్యుత్తమ ఫలితాలు సంతోషంగా ఉన్నాయన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు జిల్లాస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ను గీతమ్స్ విద్యాసంస్థల యాజమాన్యం దశ్యాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని వహించాయి. కార్యక్రమంలో గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, రవీంద్ర సుభాని మాస్టారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నబ్బాయి , జడ్పి కోఆప్షన్ సభ్యులు గుండాల స్వేనోమ్, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


బాలయోగి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

మాజీ స్పీకర్ బాలయోగికి నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

లోక్ సభ మాజీ స్పీకర్ దళిత భాంధవుడు బాలయోగి వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి రఘురాం నగర్ లోని టిడిపి ప్రజావేదికలో టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ బాలయోగి చిత్ర పటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ బాలయోగి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్త హీనత నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రక్త హీనత నివారణ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం ఉండేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. ఆదివారం నరసరావుపేట పట్టణంలోని భువన చంద్ర టౌన్ హాలులో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బంగారు తల్లి (హిమోగ్లోబిన్ ప్రోగ్రెస్ కార్డు) పై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారుతల్లి ప్రోగ్రెస్ కార్డులలో వివరాలు పూర్తిగా ఎప్పటికప్పుడు బ్లడ్ గ్రూపుతో సహా నమోదు చేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ కార్యదర్శులు రక్త హీనత తక్కువగా ఉన్న పిల్లల తల్లులతో ప్రత్యేకంగా సమావేశమై కార్డు వివరాలు, పోషక ఆహారం అందించే విషయంలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థినికి ప్రోగ్రెస్ కార్డు అందచేయాలని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బంగారు తల్లి ప్రోగ్రెస్ కార్డుల పై ప్రధానో పాధ్యాయులకు మహిళా శిశు సంక్షేమ కార్యదర్శులకు మార్గ నిర్దేశం చేశారు. తద్వారా పిల్లల తల్లిదండ్రులకు రక్తహీనతపై వివరాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్. బి.రవి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎల్.శివ శంకర్, తదితరులు

బాబు పాలనలో వరికెపూడిశెల గుర్తుకురాలేదా?

మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై మంత్రి అంబటి రాంబాబు విమర్శలు గుప్పించారు. ఆదివారం అయన స్థానిక వైసిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు . మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు పద్నాలుగేళ్ల పరిపాలనలో వరికెపూడిశెల ప్రాజెక్టు ఎందాకా తెచ్చారు? అసలు ఏం చేశారో ఆయనకు గుర్తుందా? అని ప్రశ్నించారు. బాబు పరిపాలనలో అనేక శిలా ఫలాకాలను ఆవిష్కరించారని, వరికెపూడిశెల గురించి అప్పుడు గుర్తుకురాలేదా, అధికారంలోకి వస్తే ఒక్క ఏడాదిలో దీని నిర్మాణం పూర్తి చేస్తానని ప్రగల్బాలు పలికిన ఆయన పూర్తి చేశారా అని ప్రశ్నించారు. పల్నాడులో జరిగిన ఓ సభలో చంద్రబాబు మాట్లాడుతూ వైసిపీ మంత్రులు అందరి చరిత్రల చిట్టా పొందుపరిచానని, తన కుమారుడు లోకేష్ ఎర్రబుక్కులో రాస్తున్నాడని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. మునిగిపోతున్న టిడిపి నావను ఒడ్డుకు చేర్చండి అంటూ కార్యకర్తలతో 'రా..కదలిరా' అంటూ బాబు తీవ్ర ఆక్రోశంతో రంకెలువేస్తున్నాని విమర్శలు సంధించారు. తనను ఆంబోతు అంటున్న బాబు ఆంబోతులకు ఆవులను సరఫరా చేసి ఎదిగిన విషయం మరిచావా అని ప్రశ్నించారు. తన గురించి మాట్లాడేటప్పుడు నాలుక అదుపులో పెట్టుకోకపోతే బాబు చిట్టా అంతబయట పెడతానని హెచ్చరించారు .కోడెల శివప్రసాద్ ఆత్మహత్యకు చంద్రబాబే కారణ మని ఆరోపించారు. చివరికి అయన మతిని కూడా రాజకీయం చేయడం బాబుకే సాధ్యమైందని విమర్శించారు. 'సిద్ధం' సభల తర్వాత టిడిపి కను మరుగైపోతుందని జోస్యం చెప్పారు.


మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

బ్రాహ్మణులకు టిడిపి అండగా వుంటుందని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి సత్య ద్యాన మందిరం కమిటీ , బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. సమావేశానికి గణపరపు రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలను అమలు చేశారని వివరించారు. టిడిపి గెలుపు కోసం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, చౌటా శ్రీనివాసరావు బొబ్బిళ్ళ పాటి సుబ్రహ్మణ్యం,కలవకొలను రాము పాల్గొన్నారు.

కెసిపి సంస్థల వ్యవస్థాపకులు వెలగపూడి రామకృష్ణ జయంతి నేడు



ప్రజాశక్తి - మాచర్ల

నగరం మండలం బెల్లం వారి పాలెం లో శ్రీ వెలగపూడి సుబ్బయ్య శాంతమ్మ దంపతులకు రెండవ కుమారునిగా శ్రీ రామకష్ణ 1896 మార్చి 4న జన్మించారు. ఆయన చిన్ననాటి నుండి విద్యపై మక్కువ చూపించి 1913లో ఉన్నత విద్యాభ్యాసం కొరకు ఇంగ్లాండ్ వెళ్లి ఎడిం బరువు విశ్వవిద్యాలయం నుండి గణితం తత్వశాస్త్రంలో ఎంఏ ఆనర్స్ పట్టా పొంది 1916లో ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఫిజిక్స్, కెమిస్ట్రీ, జియాలజీలో బీఎస్సీ డిగ్రీ సంపాదించారు. అంతేకాకుండా 1920లో ఐసిఎస్ కు ఎంపికై ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన రామకష్ణ స్వదేశానికి తిరిగి వచ్చి 1922లో చెంగల్పట్టు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా నియమితులయ్యారు. ఇలా ఎన్నో రకాలుగా ప్రజలకు సేవలందించటమే గాక, నూటికి నూరుపాళ్ళు వ్యవ సాయమే ఆధారంగా కలిగిన ఈ దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకు వెళ్ళటానికి నాడు ఆయన చేసిన కషి వెలకట్టలేనిదన్నారు. సహజ సంపదలతో తల తూగే ఆంధ్రప్రదేశ్ని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చి తీర్చిదిద్దడానికి గట్టి పునాదులు వేసిన పారిశ్రామికవేత్తలలో శ్రీ వెలగపూడి రామకష్ణ ఒకరని చెప్పవచ్చు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే మరోవైపు రైతన్నలను వాణిజ్య పంటల వైపు దష్టి సారించేటట్లు కషి చేసిన వ్యక్తి వెలగపూడి రామకష్ణ. అని చెప్పక తప్పదు.

దేశవ్యాప్తంగా రైతాంగానికి అనేక పథకాలకు స్ఫూర్తి దాతగా నిలిచిన రామకష్ణ మన రాష్ట్రంలోనే గాక తమిళనాడు ఒరిస్సాలలో అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహనీయుడు. అప్పటివరకు సివిల్ సర్వీసులో కొనసాగుతున్న వెలగపూడి రామకష్ణ పా రిశ్రామిక వేత్తగా అడుగులు వేస్తూ ఎన్నో పరిశ్రమలను నెలకొల్పారు. ఈ క్రమంలోనే 1955లో మాచర్ల కెసిపి సిమెంట్ కర్మాగారాన్ని రామకష్ణ నెలకొల్పారు. తద్వారా నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టులకు సిమెంట్ అందించి ఈ ప్రాంత అభివద్ధికి ఆయన తోడ్పాటు మరువలేనిది.



కూలీ రేట్లు పెంచండి

మార్కెట్ హమాలీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక బ్రహ్మనాయుడు కూరగాయల మార్కెట్ హమాలీ కార్మికులు ఆదివారం మార్కెట్ ముందు ధర్నాకు దిగారు. సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హమాలీ సంగం అధ్యక్షుడు ఎ. శివ మాట్లాడుతూ సాయంత్రం ఐదు గంటల నుండి 10 గంటల వరకు, 15 గంటల నుండి 18 గంటలు పని చేయాల్సి వస్తుందన్నారు. రాత్రంతా నిద్ర కాయడం వలన ఆరోగ్యాలు పాడైపోతున్నాయని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు కూలి రేట్ కట్టిస్తున్నారని,రోజు కూలి రూ.800 ఇస్తున్నారని తెలిపారు. అలాకాకుండా బస్తాల చొప్పున హమాలి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు దిగుమతికి ఎగుమతికి శాల్తీ చొప్పున ఇవ్వాలనే డిమాండ్ చేశారు. వ్యాపారులు అంగీక రించుకుంటే సమ్మెకు వెళతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ యూనియన్ నాయకులు చిన్ని నారాయణ, పగడాల బ్రహ్మం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చదలవాడ అరవింద బాబు

పల్నాడులో గెలవబోతున్నాం : టిడిపి

రేపటి 'జయహో బిసి'ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - నరసరావుపేట

ఈ నెల 5వ తేదీన జరగబోయే జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానికంగా ఆదివారం నిర్వహిచిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'జయహో బిసి' టిడిపి,జనసేన ఉమ్మడి కార్యక్రమమని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు,కార్యకర్తలు హాజరవుతారన్నారు. జగన్ ప్రభుత్వం బీసీల పై సాగించిన దమన కాండకు వ్యతిరేకంగా,జగన్ ప్రభు త్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జరిగే 'జయహో బిసి' కి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీలందరూ విధిగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. పల్నాడు జిల్లా గురజాలలో జరిగిన రా కదలి రా బహిరంగ సభను విజయవంతం చేసిన కార్యకర్తలకు,నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పల్నాడు జిల్లాలోని ఒక పార్లమెంటు,ఏడు అసెంబ్లీ స్థానాలను తెలుగుదేశం పార్టీ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు కడియం కోటి సుబ్బారావు, మీరవాలి,కొల్లిపాక చంద్ర శేఖర్,మాబు,చింతిరాల బాలు,కొక్కెర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



గుంటూరులో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి


చేబ్రోలులో..


తాడేపల్లి రూరల్ కుంచనపల్లిలో..

పోలియో నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

జీవితాంతం జీవచ్ఛవంలా ఉండే భయంకరమైన పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు 0-5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించాల్సి వుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక ఆర్.అగ్రహారంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పోలియో చుక్కలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భయంకరమైన పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది రెండు దఫాలు 0-5 వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటి విడత పోలియో చుక్కల కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చేపట్టామన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు అందించి ఆరోగ్య సురక్షత కల్పించాలని సూచించారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు 2,12,027 మంది వున్నారని, వారందరికి పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇందుకుగాను 950 బూత్‌లను , 92 మొబైల్ టీములను ఏర్పాటు చేశామని, 3,612 మంది వ్యాగ్జినేటర్లను వినియోగిస్తున్నామని వివరించారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి ఇంటింటికి వెళ్లి సోమ, మంగళవారాల్లో వేయిస్తామన్నారు. 6వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి వెళ్లి మిగిలిపోయిన పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ నోడల్ ఆఫీసర్ జె.విజయలక్ష్మీ , డియం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మీ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి కెవి.సుబ్బరాజు , ఎన్‌సిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ బాబు , డిపిఎంఓ డాక్టర్ రత్నమన్మోహన్, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ కె.రవీంద్రారెడ్డి , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో 97.90 శాతం పల్స్ పోలియో

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో మొదటిరోజు పల్స్ పోలియో 97.90శాతం పూర్తి అయ్యిందని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఆదివారం నగరంలో పలు ప్రాంతాల్లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో సిఎంహెచ్‌ఒ డాక్టర్ ఆషా, ఎంహెచ్‌ఒ మధుసూదన్ పాల్నొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 84,776 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ లక్ష్యం కాగా, ఆదివారం సాయంత్రానికి 82,993 మందికి వ్యాక్సిన్ పర్తి చేసినట్లు చెప్పారు. 284 కేంద్రాల ద్వారా మొబైల్ వాహనాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాల్లో ఎఎన్‌ఎంలు, ఆశాలు వ్యాక్సిన్ వేశారన్నారు. 4, 5 తేదీల్లో మిగిలిన చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి వేస్తారని తెలిపారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

స్థానిక గుంటూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళికృష్ణ ప్రారంభించి చిన్నారులకు చుక్కలు వేశారు. అనంతరం ఇటికంపాడు రోడ్డులో ఉన్న దారుల్ ఉలూమ్ మహబూబియా మదరసాను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. డాక్టర్ మీర్ హుస్సేన్, మైనారిటీ నాయకులు షేక్ నాజర్, వైసిపి నాయకులు కె.శ్రీనివాసరావు, షేక్ ఖయ్యూం, ముఫ్తీ అబ్దుల్లా, సుభాని, షారుక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో లో 96 శాతం నమోదైందని కమిషనర్ బి.శేషన్న తెలిపారు. ఐదేళ్ల లోపు చిన్నారులు పట్టణంలో 12,723 మంది ఉండగా, 12,214 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. వివిధ కారణాలతో పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు సోమవారం నుంచి రెండ్రోజులపాటు ఇంటింటికీ వెళ్లి సిబ్బందితో వేయిస్తామని చెప్పారు. ఈ ఇంటింటికీ తిరిగే ప్రోగ్రాంలో హెల్త్ సిబ్బందితో పాటు 4 మొబైల్ టీమ్స్ తిరుగుతాయని, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఆవరణలో కూడా రెండు రోజులు పోలియో సెంటర్లు ఉంటాయని, ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల కేంద్రమైన చేబ్రోలులోని ఉర్దూ పాఠశాలలో పల్స్‌పోలియో కేంద్రాన్ని ఎంపిపి కె.సాహితీ కిరణ్ ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు అబ్రహం లింకన్, కె.బాబురావు మాట్లాడుతూ మండలంలో 29 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయగా మండల వ్యాప్తంగా ఉన్న 5418 మంది చిన్నారులకుగాను 5147 మంది (95 శాతం) చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని తెలిపారు. మిగిలిన చిన్నారులకు సోమ, మంగళవారాలలో ఇంటింటి సర్వే ద్వారా వేస్తామన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుంచనపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైసిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా శివనాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పిల్లలు పోలియో బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య కేంద్రం వైద్యులు నాగబాబు, కుంచనపల్లి గ్రామ సచివాలయ కార్యదర్శి ఎ.గోపాల్‌రెడ్డి, వైసిపి గ్రామ అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు కె.సాంబిరెడ్డి, బి.విజయేందర్‌రావు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఆశ కార్యకర్త కె.శ్యామల, అంగనవాడీలు టి.దయామణి, బి.శశిరాణి పాల్గొన్నారు.



ఎన్వీఆర్‌ఈసిలో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలి : స్థానిక ఎన్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల్లో యంగ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించగా హెల్త్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నన్నపనేని ప్రతాప్ ప్రారంభించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 180 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వాటిలో ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం తదితల అంశాలున్నాయి. ప్రదర్శ నల్లో ఎనిమిది ప్రాజెక్టులను ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపిక చేసి బహుమతులు అందించారు. బహుమతి ప్రదానో త్సవంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం పాల్గొని విద్యార్థులను అభినం దించారు. కార్యక్రమంలో ఎన్వీఆర్ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఎన్.సుధాకర్, కెఎల్‌యూ ప్రొఫెసర్ డాక్టర్ జయరామకృష్ణ, యంగ్ ఇండియా అమరావతి టీమ్ డాక్టర్ భువన చంద్ర, హరికృష్ణ, సూర్య, ఫణిరామ్, చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

పంటకు ధర నిర్ణయించుకునే అవకాశం రైతుకే ఉండాలి

ప్రత్తిపాడు నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పంట పండించిన రైతులకే వాటి ధరలను నిర్ణయించే అవకాశం రావాలని, ఇందుకు తాను కృషి చేస్తానని టిడిపి గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు నగరం ఏటుకూరు రోడ్డులోని వివాహ కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం జరిగిన ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి-జనసేన నాయకుల ఆత్మీయ పరిచయ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై పోరాడతానని అన్నారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, అయితే నేటి పరిస్థితుల్లో రైతుకు ఎక్కడ చూసినా అవాంతరాలు ఎదురవుతున్నాయని చెప్పారు. కల్తీ ఎరువులు, విత్తనాలు వంటి సమస్యలపై రైతులకు న్యాయం చేస్తానని చెప్పారు. నియోజకవర్గంలో ప్రధానమైన నాలుగు సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, గుంటూరు ఛానల్, యూజీడి, రోడ్లు తదితర సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. రాబోయే 30 ఏళ్లు జిల్లాలోనే ఉంటూ,




గుంటూరు పార్లమెంటు పరిధిని అభివృద్ధి చేస్తానన్నారు. సభకు అధ్యక్షత వహించిన టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ కేవలం రెండు గంటలు సరాసరి కరెంటు ఇవ్వలేని ఈ ప్రభుత్వం రైతులకు విద్యుత్ సరఫరా చేస్తానని బోగస్ హామీలు ఇస్తోందని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ రావు, టిడిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు అన్నాబత్తుని జయలక్ష్మి, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాసరావు, గుంటూరు ఈస్ట్ ఇన్‌ఛార్జి నేరెళ్ల సురేష్ పాల్గొన్నారు.

నేడు జగనన్న శాశ్వత స్థల హక్కు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా నివేశన స్థలాలు పొందిన లబ్ధిదారులకు వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసిన జగనన్న శాశ్వత స్థల హక్కు దస్తావేజుల పంపిణీ సోమవారం ఉదయం 10 గంటలకు కొత్తపేట తాలూకా జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ బి.శేషన్న తెలిపారు. రెండో విడతగా ఈనెల 7న సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



రూ.లక్షతో తాగునీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం ఎంహెచ్ నగర్, మెస్సయ్యా చర్చ్ కాంపౌండ్‌లో రూ.లక్ష సొంత నిధులతో టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్‌రావు తాగునీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ మధుసూదనరావు మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎంహెచ్ నగర్ ప్రజలు, చర్చ్ పాస్టర్ అడగటంతో, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో, మంచి నీటి బోరు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరీ బాబు, పాస్టర్ ఎం.విక్టర్ సాయి, షేక్ నాగుర్‌వలి, చావలి సురేష్,షేక్ ఇమామ్‌సా పాల్గొన్నారు.



ఇస్త్రీ బండి, బడ్డీ కొట్టు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుంచనపల్లికి చెందిన చిరు వ్యాపారులైన దార్ల మరియదాసు, వలివేటి వెంకాయమ్మకు ఇస్త్రీ బండి, బడ్డీ కొట్టును గ్రామంలోని టిడిపి మండల కార్యాలయంలో నాయకులు ఆదివారం అందజేశారు. సొంత బండ్లు లేని తమకు చిరు వ్యాపారం చేసుకునేందుకు ఇస్త్రీ బండి, బడ్డీ కొట్లు కావాలని అర్జీ రూపంలో నారా లోకేష్‌కు విన్నవించగా స్పందించిన లోకేష్ టిడిపి నాయకులు ద్వారా బండ్లను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, తెలుగు మహిళ అధ్యక్షులు డి.అరుణ, తెలుగు రైతు మండల కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, మండల క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఎం.రాజేష్, కె.భరత్ కుమార్, టి.వంశీ, బి.మరియదాసు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు కార్యకర్తలను కోరారు. ఆదివారం టిడిపి విస్తృత స్థాయి సమావేశం ఆ పార్టీ పట్టణ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వమని స్పష్టం చేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు కె.వెంకటేశ్వరరావు, డి.సుందరరావుయాదవ్, డి.దాసు, కె.బాపిరెడ్డి, ఎ.మురళి, మాజీ చైర్‌పర్సన్ కె.మహాలక్ష్మి, మాజీ కౌన్సిలర్ కె.నిర్మల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

చంద్రబాబుకు అసత్య ఆరోపణలు తగదు

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి-వినుకొండ

దాచేపల్లిలో 'రా కదలిరా' సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఖండించారు. 'వినుకొండను దోచుకుంటున్న అనకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, 175 ఎకరాలు ప్రభుత్వ భూమిని బ్రాహ్మణపల్లిలో ఆక్రమించారు, ముస్లింలు, వైశ్యులకు చెందిన భూములను ఆక్రమించుకున్నారు' అని చంద్రబాబు తనపై చేసిన ఆరోపణలను ఖండించారు. ఎమ్మెల్యే తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందలు వేసే ముం దు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, వైసిపి నుండి టిడిపిలో కొత్తగా చేరిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదవడం సరికాదన్నారు. భూములు ఆక్రమించానని తనపై చేసిన ఆరోపణలను జీవీ ఆంజనేయులు మక్కెల మల్లికార్జున రావులతో కలిసి వచ్చి ఒక్క సెంటేనా ఉన్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం కాదు మనిషే లేకుండా పోతా నని అన్నారు. డెయిరీ వ్యాపారంలో వేల కోట్లు అక్రమార్జన చేసిన ఘనుడు చంద్రబాబు అని ఆరోపించారు. ఎంపి లావు శ్రీకృష్ణ దేవ రాయులుపై ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. వరిక పూడిశెలకు అనుమతులు తెప్పిం చింది ఆయనో, ఆయన తం డ్రో కాదని, జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. వినకొండలో నిర్మించిన అండర్ బ్రిడ్జికి 40 శాతం మున్సిపల్ నిధులు ఖర్చు చేశామని ఎంపీ చేసిందేమీ లేదని స్పష్టం చేశారు. డిగ్రీ కళాశాల భూమి అన్నిక్రాంతమవుతుంటే తాను కాపాడా నన్నారు. నరేంద్ర రైతు కాదని, మాజీ ఎమ్మెల్యే మక్కెన మలి కార్జునరావు అనుచరుడని, గతంలో బ్యాలెట్ బాక్స్ లను బావిలో పడేసిన వ్యక్తి ఎలా రైతు అవుతాడో చెప్పాలన్నారు. తన గ్రామానికి వచ్చి ఇక్కడ నాయకుడు లేరు అంటే కోపం రాదా అని ప్రశ్నిస్తూ.. అందుకే నరేంద్రను చెప్పుతో కొట్ట బోయిన మాట వాస్తవమేనని అంగీకరించారు. శ్రీకృష్ణదేవరాయులకు ఎంపీ సీట్ ఇచ్చి ఓట్లు వేసి గెలిపిస్తే ఈ ప్రాంత నాయకులను కార్యకర్తలను వెన్నుపోటు పొడిచి మోసం చేశారని అన్నారు. వినుకొండను అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ఈ నాయ కులు పట్టణంలో తాగునీటి సమ స్యను ఎందుకు పరి ష్కరించలేక పోయారో చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.



దాసరి నారాయణ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం తాళ్లపల్లిలో అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన దాసరి నారాయణ కుటుంబానికి టిడిపి ఆర్థికసాయం చేసింది. మాచర్ల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మనందరెడ్డి ఆదేశాల మేరకు నారాయణ కుటుంబీకులకు 10000 రూ' ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి ఆర్.సైదారావు, మాచర్ల మండలం టిడిపి అధ్యక్షులు ఎన్.వీరస్వామి,మాచర్ల మండలం జనసేన అధ్యక్షులు జి. సాంబశివరావు, కె.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం రెండు చుక్కలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలన్నారు. పోలియో బారిన పడి అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న చిన్నారుల బాధ తల్లి దండ్రులు కూడా మానసికంగా కుంగి పోతుంటారని అటువంటి పరిస్థితి ఏర్పడ కుండా ఉండాలంటే పోలియో చుక్కలు తప్పనిసరి అని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్. బి.రవి. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-నూజెండ్ల

నూజెండ్ల మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ మేడమ్ జయరాంరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పేంద్ర కుమార్ మాట్లాడుతూ.. నిండు జీవితానికి రెండు చుక్కలు అని తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలకి ప్రతి ఒక్క రికి పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలిపారు. పోలియో మహమ్మారిని పూర్తిగా నివారించాలని అందుకు తల్లి దండ్రులు సహకరించాలని కోరారు. కార్య క్రమంలో వైద్యాధికారి పుష్పేంద్ర కుమార్, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట



స్థానిక డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసి పల్ ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కలు కేంద్రం నిర్వహించారు. 7వ వార్డు కౌన్సిలర్ చేమిటిగంటి పార్వతి దేవి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో చుక్కలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఐదేళ్ళ లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయిం టచాలని ప్రజలకు తెలిపారు. రాలేని పిల్లలకి సోమ, మంగళవారాలు ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు ఇంటి వద్దే వేస్తారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు పోటు శ్రీనివాస రావు. 7వార్డు ఎఎన్ఎం జి.నాగలక్ష్మి, అంగన్వాడీ కార్య కర్త కిరణ్మయి పాల్గొ న్నారు. చిలకలూరి పేటలోని స్థానిక తహ శీల్దార్ కార్యా లయం ఎదు రుగా పోలియో చుక్కలు కేంద్రం నిర్వహించారు. పట్ట ణంలో 15 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేశారు.



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ ఎల్.శివ శంకర్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6601మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ ప్రదీప్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సత్తెన పల్లి మండలం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 35 పోలియో కేంద్రాలు, ఒక మొబైల్ కేంద్రం ద్వారా పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ కవిత, డాక్టర్ గౌతమి, డాక్టర్ సాయి తేజ రెడ్డి పర్యవేక్షించారు.



పరీక్షల వేళ.. నేత్రాలకు విశ్రాంతి అవసరం..

- **విద్యార్థులు కనీసం 7 నుండి 8 గంటల నిద్ర పోవాలి**
- **ప్రతి 30 నిమిషాలకు ఒకసారి కళ్లకు విశ్రాంతి ఉండాలి**
- **ఏడాదికి ఒక్కసారైన చూపు సామర్థ్య పరీక్షలు తప్పనిసరి**
- **నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ముద్దం వివేకానందరెడ్డి**

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మార్చి నెల వచ్చిందంటే పాఠశాలలు కళాశాలల విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవుతుంటారు. పరీక్షల సమయంలో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతూ మంచి మార్కులు సాధించేందుకు తెల్ల వారుజామున 4 గంటల నుండి పాఠశాల లేదా కళాశాల సమయం వరకు ఇంట్లో పాఠశాలలకు కళాశాలకు వెళ్లిన దగ్గర నుండి అక్కడ కూడా పుస్తకాలతో కుస్తీ పడతారు. సాయంత్రం 4 గంటల నుండి స్టడీ అవర్స్ పేరుతో ఇలా రాత్రి 11నుండి 12 గంటల వరకు చది వేస్తున్నారు. ఇక కార్పోరేట్ పాఠశాలలు కళాశాలల పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదు. తమ పాఠశాలల కళాశాలల ర్యాంకుల సాధన కోసం విద్యార్థులకు విశ్రాంతి లేకుండా చదివించడం పరి పాటిగా మారింది. ఈ క్రమంలో చదువ ుకునే విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని లేదంటే కంటి చూపు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నేత్ర వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చదువుకునే సమయంలో కంటికి అప్పుడప్పుడు విశ్రాంతి ఇవ్వడం తప్ప కుండా పాటించాలని సూచిస్తున్నారు. ప్రతి విద్యార్థికి కనీసం 8 గంటల నిద్ర అవసరం ఉంటుందని లేదంటే చిన్న తనంలోని కంటి చూపు సమస్యలు వస్తా యని చూపు సామర్థ్యం మంద గిస్తుందని చెబుతున్నారు. అక్షరాలు సక్రమంగా కని పించకపోతే కళ్ళపై ఒత్తిడి పెరుగు తుందని చదువుకునే విద్యార్థులు తప్పని సరిగా ప్రతి 30 నిమిషాలకు ఒకసారి కళ్లకు విశ్రాంతి ఇవ్వాలని సూచిస్తున్నారు. కంటికి విశ్రాంతి ఇచ్చే సమయంలో కళ్ళు మూసుకొని కూర్చోవడం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత పెరగడంతో పాటు మానసిక ప్రశాంతత లభ్యమవుతుంద న్నారు. పోషకాహార లోపం ఉన్నా శరీరంలో రక్తప్రసరణ సరిగా లేకపోయినా కంటి చూపు సమస్యలు ఉత్పన్నమవ ుతాయని చెబుతున్నారు. పరీక్షల సమ యంలో విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా వెలుతురు బాగా ఉన్న ప్రదేశంలో కూర్చుని చదువుకోవాన్నారు. ప్రతి నిమిషానికి కనీసం 10 నుండి 15 సార్లు కనురెప్పలు కొడుతుండాలని సూచించారు. చదువుకునే క్రమంలో మరింత ఏకాగ్రత కలగడానికి ఒక గదిలో గది మొత్తం వెలుతురు లేకుండా టేబుల్ ల్యాంప్ పెట్టుకొని చదవడం ద్వారా కంటి చూపు సమస్యలు ఏర్పడవని తద్వారా ఏకాగ్రత కూడా పెరుగుతుందని చెబుతున్నారు. ఇప్పటికే కళ్ళజోడు వాడుతున్న విద్యార్థులు తప్పనిసరిగా కళ్ళజోడు ఉంచుకునే చదవాలని కళ్ళజోడు లేకుండా చదివే ప్రయత్నం చేయకూడదని సూచిస్తున్నారు. పరీక్షల సమయం అయినప్పటికీ పిల్లలు కనీసం 8 గంటలు నిద్రపోయేలా తల్లిదండ్రులు కూడా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందంటున్నారు.

పరీక్షల ప్రణాళిక రూపొందించుకోవాలి



ఎం. మోహనరావు
ఉపాధ్యాయులు

పరీక్షల నేప థ్యంలో విద్యా ర్థులు నిద్రమాని పుస్త కాల పురుగులా చదవడం కాకుండా ప్రణాళిక రూపొందించు కొని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని నరస రావుపేట మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, (బిసి) గుర వాయపాలెం ఉపాధ్యాయులు ఎం. మోహనరావు సూచించారు. ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షల రాయటం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పరీక్షల పట్ల భయాన్ని వీడాలి. భట్టి పట్టే విధానాన్ని మానుకొని క్షుణ్ణంగా అర్థం చేసుకోవడం ద్వారా పరీక్షలు రాసేందుకు ధైర్యంగా ఉంటుంది. ఒత్తిడిగా భావించకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

కంటికి తగిన విశ్రాంతి ఇవ్వాలి



డాక్టర్ ముద్దం వివేకానందరెడ్డి

కనీసం ఏడాదికి ఒకసారి అయినా కంటి పరీక్షలు చేయించు కోవా లని నరస రావుపేటకు చెందిన నేత్ర వైద్య నిపు ణులు డాక్టర్ ముద్దం వివేకానందరెడ్డి సూచించారు. విద్యార్థులు పరీక్ష సమయం దగ్గర పడగానే గంటల తరబడి రాత్రి చదువుతూ కంటికి తగిన విశ్రాంతి ఇవ్వకపోవడంతో కంటి చూపు సమస్యలు ఏర్పడుతున్నాయి. చూపు సామర్థ్యం తగ్గితే చదువుపై శ్రద్ధ తగ్గే అవకాశం కూడా ఏర్పడవచ్చు. పుస్తకాల్లో ఉన్న అక్షరాలు బాగా కనపడేలా వెలుతురు ఉన్న ప్రాంతంలో కూర్చొని చదువుకోవాలి. పరీక్షల సమయం అయినప్పటికీ తప్పని సరిగా 8 గంటల పాటు నిద్రపోవాలి. కంటి చూపు సమస్యలు రాకుండా ఉండాలంటే విటమిన్ ఏ, సి, ఈ కలిగిన పాలు, పండ్లు, ఆకుకూరలు, గుడ్లు ఆహారంలో తీసుకోవాలి.

పల్స్ పోలియో విజయవంతం



మంగళగిరిలో పోలియోచుక్కలు వేస్తున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణ పరిధిలోని బేవర్స్ కాలనీలో గల మున్సిపల్ పాఠశాలలో పల్స్‌పోలియోను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రారంభించారు. నగరపాలక సంస్థ పరిధిలో 106 కేంద్రాల్లో 17,500 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నట్లుగా తెలిపారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క బిడ్డకు చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ బి.శివారెడ్డి, డాక్టర్ అనూష, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

నేషనల్ ఇమ్యూనైజేషన్ డే సందర్భంగా నిర్వహించిన పల్స్ పోలియో విజయవంతమైనట్లు మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ కె.హెలెన్‌నిర్మల తెలిపారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సహకారంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పట్టణంలో 66 ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిలో 250 మంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు పావులూరి రాంబాబు, అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళి మాట్లాడుతూ పోలియో నిర్మూలనకు రోటరీ క్లబ్ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, రోటరీ క్లబ్ బృందం ఈదర వెంకటపూర్ణచంద్, డాక్టర్ రవీంద్రనాథ్, జి.వెంకటరత్నం, ఇ.శ్రీనివాస్, ఎ.కిరణ్, జి.ప్రసాద్, వి.హరిప్రసాద్, టి.భానుప్రవీణ్, చైతన్య, జాన్‌కీట్స్ పాల్గొన్నారు. పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎం.హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ బీబిజాన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక కొరిటపాడు, ఆర్‌సిఎం యుపి స్కూల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా బృందం పాల్గొంది. ఎస్‌ఓసి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలియో నిర్మూలనకు 0-5 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికీ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఇ.అనిల్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ టి.శ్రీనివాసరావు, రిటైర్డ్ స్కౌట్స్ మాస్టర్ కె.మురళి, గైడ్స్ కెప్టెన్ నాగమణి పాల్గొన్నారు.



గుంటూరులో పల్స్ పోలియోలో స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందం

ప్రజాశక్తి - దుగ్గిరాల

పోలియో చుక్కలు వేయటం వలన పిల్లలకు వైకల్యం రాకుండా కాపాడుకోవచ్చని ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి అన్నారు. స్థానిక విబిఎం ఎలిమెంటరీ పాఠశాలలో జెడ్‌పిటిసి మేకతోటి అరుణతో కలిసి పల్స్ పోలియోను ప్రారంభించారు. దుగ్గిరాల పిహెచ్సి పరిధిలో 2296 మంది, ఈమని పిహెచ్‌సి పరిధిలో 1433, మండల పరిధిలో మొత్తం 3729 మంది పిల్లలకు పోలీయో చుక్కలు వేస్తున్నట్లు దుగ్గిరాల పి.హెచ్.సి వైద్యాధికారి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. మొత్తం 27 కేంద్రాల్లో ఈ కార్యక్రమం చేపట్టామని, మిస్ అయిన పిల్లలకు ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి సోమ, మంగళవారాల్లో చుక్కలు వేస్తారని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు డి.వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ షేక్ నాగూర్, షేక్ బాజీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

రామచంద్రాపురం అర్బన్ హెల్త్ సెంటర్, నూతక్కి-2లో 226 మందికి పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డిఎల్‌ఒ శ్రీనివాస్ ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పాములపాటి బుచ్చయ్య నాయుడు (పిబిఎన్) కళాశాల 1979- 82 బీకాం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం స్థానిక దొప్పలపూడి రోడ్డులోని తోటలో జరిగింది. చదువు పూర్తి చేసుకుని 42 ఏళ్ల తర్వాత మొదటిసారి కలిసిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న సమయంలోని సంఘటనలను గుర్తు తెచ్చుకుని సరదగా గడిపారు. ఒకరి అనుభవానుల ఒకరు పంచుకుని గతంలోకి తొంగిచూశారు. ఈ సందర్భంగా తాముగా ఒక సంఘంగా ఏర్పడ్డారు. గౌరవ అధ్యక్షునిగా ఎం.గణపతిరావు, అధ్యక్షునిగా కొసనం రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షునిగా ఎమ్‌డి అమీనుల్లా, కార్యదర్శిగా కె.కిషోర్, జాయింట్ సెక్రెటరీగా ఎం.బాపూజీ, కోశాధికారిగా వై.శివరామకృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్.తుకారం, నర్రా రమేష్, టి.పానకాలరావు, టిటికె.మూర్తి, వై.నందకిషోర్‌ను ఎన్నుకున్నారు.

రాజధానిలో పోలీస్ కవాతు

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి రాజధాని గ్రామాల్లో ఆదివారం పోలీస్ కవాతు నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అనంతవరం, నెక్కల్లు, వడ్డమాను, పెదపరిమి గ్రామాల్లో సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సిఎపిఎఫ్), స్థానిక పోలీసులు కవాతు చేశారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



పెదపరిమిలో కవాతు చేస్తున్న పోలీసులు

పరుల కోసం ఉద్యోగ విరమణానంతరం జీవితం

పెన్షనర్స్ అసోసియేషన్ వార్షికోత్సవంలో అడిషనల్ కమాండెంట్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం పెన్షనర్స్ అసోసియేషన్ పదో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. సభకు అసోసియేషన్ అధ్యక్షులు టికృష్ణారావు నాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైనఅడిషనల్ కమాండెంట్ సీవీపి రామకృష్ణ మాట్లాడుతూ సర్వీస్‌లో ఉన్న కాలంలో నా పిల్లలు, నా పిల్లల చదువు అంటూ... జరిగిపోతుందని, ఉద్యోగ విరమణానంతరం ఇతరులకు సహాయపడుతూ ఉండాలని సూచించారు. కష్టాల్లో ఉన్న వ్యక్తిని ఆదుకోవటం గొప్ప కార్యమని చెప్పారు. మనకు తెలిసిన విద్య మనతోనే అంతరించిపోకూడదని, మరొకరికి నేర్పితే అది ఏదో రోజు మన ముందుకు వస్తుందని అన్నారు. పెన్షనర్లు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ కమాండెంట్లు రంగయ్య, వీరయ్య, అసోసియేషన్ నాయకులు తోట సాంబశివరావు, పి.పావనరావు, వీకే గోవర్ధనరావు, జి.చిన్నతిరుపతి నాయుడు, ఎస్ఎస్ రెడ్డి, ఎంఎస్కే శ్రీధర్, భాస్కర్‌రెడ్డి, నాంచారయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ కమాండెంట్ రామకృష్ణ



కె.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అన్నదానం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ఓవర్ బ్రిడ్జి పైనుండే నిరుపేదలకు నాగలక్ష్మి-జగదీష్ గృహప్రవేశం సందర్భంగా కె.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఒత్తుల రామకృష్ణ, సతీష్ పాల్, ఆశీర్వాదం, చందు, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. అన్నదానం చేయదలచిన వారు 8465833067 నంబర్‌కు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో ఎస్సీలు పోటీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జిల్లాలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో దళితులను ఓ జాతీయపార్టీ తరపున ఎన్నికల బరిలోకి దింపనున్నట్లు సినీ దర్శకుడు దిలీప్‌రాజా అన్నారు. తెనాలి మండలం పెదరావూరులో ఆయన స్టూడియోలో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వాలు గుత్తాదిపత్యం ప్రదర్శిస్తూ దళితులకు అగ్రతాంబూలం ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో దళితులకు మేలు జరగదు కాబట్టి తమ సత్తా చాటేందుకు గుంటూరు, నరసరావుపేట, బాపట్ల పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్లీన్ ఇమేజ్ ఉన్న దళిత నాయకులను ఎన్నికల బరిలోకి దించనున్నట్లు తెలిపారు. అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ఎంతకాలం భరిస్తామని ప్రశ్నించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించినట్లు రాజ్యాధికారం సాధనకు దళితులంతా ఏకమై సమాయత్తం కావాలన్నారు. జనరల్ స్థానాల్లో కూడా దళితులు శక్తిని ఈ ఎన్నికలు ద్వారా తెలియపర్చడం ఎంతో అవసరమన్నారు. ఒక జాతీయ పార్టీ నుండి పోటీ చేయడానికి అంగీకారం ఉన్నా దళితనేతలను సమీకరించిన అనంతరం తమ కార్యాచరణ, విధానాన్ని బహిర్గతం చేస్తామని దిలీప్‌రాజా చెప్పారు. అర్హత, ఆసక్తి కల్గిన దళితనాయకులు ఎన్నికల బరిలోకి రావాలని పిలుపునిచ్చారు.

సిపిఎం అభిమాని సత్యకామ్ మృతి

ప్రజాశక్తి - తెనాలి



సిపిఎం అభిమాని పాలడుగు నరసింహారావు (సత్యకామ్) (76) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేస్తూ హైదరాబాద్‌లో స్థిర పడ్డ తన కుమారుని వద్ద ఉంటున్న నరసింహారావు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుమారుడు లక్ష్మణ్ తెలిపారు. నరసింహారావు స్వగ్రామం పెదకాకాని మండలం తంగెళ్లమూడి కాగా భార్య 20 ఏళ్ల క్రితం మరణించారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1974-85 కాలంలో సిపిఎం కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. పార్టీలో చేరింది మొదలు ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా తుదిశ్వాస వరకూ పార్టీ సిద్ధాంతాలను తూచా తప్పకుండా ఆచరించారు. పార్టీ సాహిత్యాన్ని నిరంతరం అధ్యయనం చేసేవారు. అనారోగ్యం బారినపడి నాటినుంచి కుమారుని వద్ద ఉంటూ సిపిఎం అభిమానిగా కొనసాగుతున్నారు. గతంలో ప్రజాశక్తి ఏజెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించడంతోపాటు పత్రిక అభ్యున్నతికీ పాటుపడ్డారు. తన మరణానంతరం సిపిఎం, ప్రజాశక్తికి అందించాల్సిన సహకారంపై కుటుంబీకులకు నోట్ రాసినట్లు కుమారుడు తెలిపారు. ఆయన మృతికి సిపిఎం సీనియర్ నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, తెనాలి పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

నవరంగ్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల

ప్రజాశక్తి - మంగళగిరి



రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలకు, 25 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను పోటీలో పెడుతున్నామని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు. మంగళగిరిలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. అనంతరం జలీల్ మాట్లాడుతూ తమ పార్టీకి బకెట్ గుర్తును ఎన్నికల కమిషన్ కేటాయించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక ఆ వర్గాలను విస్మరించారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి ఏమీ చేయకపోగా రూ.లక్షల కోట్లు దోచుకు తిన్నారని దుయ్యబట్టారు. మంగళగిరి నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్కే ఏం చేశారని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు మినహా సంక్షేమ పథకాలేమీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో వైసిపికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనన్నారు. రానున్న ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుండి తాను పోటీ చేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ సైదా, షేక్ మస్తాన్ , షేక్ గబ్బర్, షేక్ బాషా, గుర్రం రామారావు పాల్గొన్నారు.

శ్రీశైలం మల్లేశ్వర స్వామి తలపాగా ఊరేగింపు

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీకాకుళం జిల్లా లావేరుకు చెందిన దేవాంగలు భక్తిశ్రద్ధలతో శ్రీశైలంలోని మల్లేశ్వర స్వామి వారికి చేనేత తలపాక నేశారు. 365 రోజులు పాటు రోజుకు ఒక మూర చొప్పున ఉపవాస దీక్షలతో ఈ తలపాగా నేత నేయటం అభినందనీయమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కొనియాడారు. ఆ తలపాగా నేయటం పూర్తయిన తర్వాత శ్రీశైలంలోని మల్లేశ్వర స్వామి వద్దకు తీసుకెళ్తూ మార్గమధ్యలో మంగళగిరిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే తలపాగాను శిరస్సుపై పెట్టుకొని పట్టణంలో ఊరేగించారు. అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటరమణ, ఎ.తాతారావు, ఎ.నమశ్శివాయ శివాలయం ట్రస్ట్ చైర్మన్ ఎన్.లక్ష్మీ రాధిక మురళి, ఈవో నారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కుసుమకుమారి

ఓటు ద్వారా సమాధానం చెబుతాం : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఓటు ద్వారా ప్రభుత్వానికి సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమకుమారి అన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సంఘం ఆఫీసు బేరర్స్ సమావేశంలో కుసుమకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం 13 సార్లు చర్చలు జరిపి ఒక్క సమస్య కూడా పరిష్కరించకపోవటం వంచనకు తార్కారణమన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన దాదాపు రూ.20 వేల కోట్లు బకాయిలు చెల్లించటానికి ప్రభుత్వం సిద్ధం కావాలన్నారు. ఐదేళ్లలో పాత పెన్షన్ అమలు చేయటానికి ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ హైస్కూల్స్‌లో 3, 4, 5 తరగతుల విలీనం రద్దు చేయాలని, ఐఆర్ వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులపై మోపిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాస్, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఎఎల్.శివపార్వతి, కోశాధికారి ఎమ్‌డి.దౌలా పాల్గొన్నారు.



సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పటిష్ట బందోబస్తు

పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి - చెక్‌పోస్టులు, బల్లకట్ల వద్ద తనిఖీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అంతరాష్ట్ర చెక్ పోష్టుల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందిని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశించారు. పల్నాడు జిల్లాలో అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ అయిన పులిచింతల చెక్‌పోస్ట్‌ను, మాదిపాడు, పుట్లగూడెం, బల్లకట్లను ఎస్పీ ఆదివారం తనిఖీ చేశారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద భద్రత వ్యవస్థ కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి పల్నాడు జిల్లాలోకి అక్రమంగా మద్యం నగద తదితర అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పులిచింతల చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది, అధికారులచే నిత్యం వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పుట్లగూడెం, మాదిపాడు బల్లకట్ల యజమానులతో మాట్లాడి బల్లకట్టులపై మద్యం నగదు అక్రమ రవాణా జరగకుండా చూడాలని ఆదేశించారు. అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం, నగదు దొరికితే బల్లకట్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

జిల్లా పవర్ లిఫ్టింగ్ జట్టు ఎంపిక పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి



గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి పిట్ జోన్లో జిల్లా సీనియర్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ టీం సెలక్షన్ పోటీలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 50 మందికి పైగా పవర్ లిఫ్టర్లు పాల్గొన్నారు. పోటీలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని పర్యవేక్షించారు. రిఫరీగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ట్రెజరర్ జి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఆర్.భాస్కరరావు, బి.చంద్రిక, సహాయ కార్యదర్శులు జి.సాయిరేవతి, ఎస్‌డి మస్తాన్ వలి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎ.పవన్ కుమార్ వ్యవహరించారు.

బిజెపిని, దానికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలి

- రాష్ట్ర హక్కులపై కేంద్రాన్ని నిలదీయకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్టే
- సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు



సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలుకు నిధులు కేటాయించకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, దానికి మద్దతిస్తున్న వైసిపి, టిడిపి, జనసేనను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో డి.శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోని వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగిపోయాయని అన్నారు. మరోవైపు ప్రజలకు ఉపాధి సరిగా లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని, లౌకిక స్ఫూర్తికి విరుద్ధంగా మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగంలో ఉన్న కీలక పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు కారుచవగ్గా కట్టబెడుతోందని మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపితో రాష్ట్ర ప్రభుత్వం పోరాడ్డం లేదని, కేంద్ర ప్రభుత్వ విధానాలకే వంతపాడుతోందని అన్నారు. ప్రతిపక్ష టిడిపి, దాని మిత్రపక్షం జనసేనకూడా ఇదే బాటలో ఉన్నాయని, ఈ మూడు పార్టీలూ బిజెపికి మద్దతుగా నిలవడం ద్వారా రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలుకు, రాజధానికి నిధులు కేటాయింపు కోసం బిజెపిపై రాష్ట్రంలోని అధికా, ప్రతిపక్షాలు పోరాడకుంటే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. మిచౌంగ్ తుపాను వల్ల పంట నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జె.రామారావు, కె.వెంకట శివరావు, కె.వెంకట సుబ్బారావు, పి.సలీం, ఎం.లక్ష్మి, షేక్ షమ్మి పాల్గొన్నారు.

రూ.113.60 కోట్లతో అభివృద్ధి పనులు

- గడపగడపకూ ప్రభుత్వంలో వచ్చిన వినతులకు ప్రాధాన్యం
- రూపకల్పన దశలో కులగణన సర్వే డేటా
- ప్రజాశక్తితో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.శేషశ్రీ



గడపగడపకూ ప్రభుత్వం వచ్చిన వినతులపై ఎమ్మెల్యేల ప్రతిపాదనల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షలతో చేపట్టిన పనులు చాలావరకు పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.శేషశ్రీ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞాపనల మేరకు ప్రాధాన్యతా క్రమంలో ఈ పనులు జరుగుతున్నాయని ఆమె వివరించారు. రూ.113.60 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు చెప్పారు.



సచివాలయాల పరిధిలో చేపట్టిన పనుల పురోగతి?

జిల్లాలో మొత్తం 568 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో మొత్తం 1119 పనులకు జిల్లా కలెక్టర్ అనుమతిచ్చారు. వీటిల్లో నామినేషన్ పద్ధతిలో 661 పనులు చేపట్టారు. 253 పనులు పూర్తయ్యాయి. 292 పనులు పురోగతిలో ఉన్నాయి. 116 పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

టెండరు పద్ధతిలో ఎన్ని చేపట్టారు?

టెండరు పద్ధతిలో 458 పనులు చేపట్టారు. ఇందులో 266 పనులు పూర్తయ్యాయి. 140 పురోగతిలో ఉన్నాయి. 52 పనులు ప్రారంభించాల్సి ఉంది. మొత్తం మీద రెండు పద్ధతుల్లో కలిపి 432 పనులు పురోగతిలో ఉండగా 519 పనులు పూర్తయ్యాయి. ఇంకా 168 పనులు త్వరలో ప్రారంభిస్తారు.

సచివాలయాల పరిధిలో ఏయేపనులు చేపట్టారు?

స్థానికంగా ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు రహదారులు, తాగునీటి సదుపాయం, డ్రెయిన్లు, పారిశుధ్య పనులు, కాల్వల తవ్వకం, ఇతర మౌలిక సదుపాయలకు సంబంధించిన పనులకు ప్రాధాన్యమిచ్చారు. ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షలతో ప్రతిపాదనలు వచ్చాయి.

ఎంపి ల్యాడ్స్ పనుల పురోగతి?

గుంటూరు ఎంపి గల్లా జయదేవ్‌తోపాటు రాజ్యసభ సభ్యులు అయోధ్యరామిరెడ్డి వారికి కేటాయించిన నిధుల మేరకు ప్రతిపాదనలు ఇచ్చారు. ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. 2019–24లో మధ్యలో ఒక ఏడాది కరోనా కారణంగా ఎంపి ల్యాడ్స్ నిధులు రాలేదు. ఒక ఏడాది కేవలం రూ.రెండు కోట్లు మాత్రమే కేంద్రం కేటాయించింది. మిగత మూడేళ్లకు రూ.5 కోట్లు చొప్పున కేటాయించారు. ఈ మేరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.

కుల గణన సర్వే పూర్తయిందా?

జిల్లాలో కులగణన సర్వే ఇటీవల ముగిసింది. గ్రామ, వార్డు సచివాయాల సిబ్బంది సహకారంతో వాలంటీర్లు ఈ సర్వేను పూర్తి చేశారు. ప్రణాళిక శాఖతో పాటు సాంఘీక సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్ సిఈవో, గ్రామ, వార్డు సచివాలయాల శాఖతో పాటు అన్ని సంక్షేమ శాఖలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో సర్వే జరిగింది. సర్వేకు సంబంధించిన డేటాను అధికారులు రూపొందిస్తున్నారు.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి